MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC
hmda Growing Global
TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 22-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## బస్వాపూర్ నిర్వాసితులకు
# పరిహారం ఎన్నడో?

- రూ.50కోట్లు విడుదలైనా పంపిణీ లేదు
- మూడున్నరేళ్లుగా నిర్వాసితుల ఎదురుచూపు
- నిలిచిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పరిహారం
- రూ.162కోట్లు విడుదల చేస్తే తప్ప పనులు చేపట్టలేని పరిస్థితి

2లో

### కరెంట్ షాక్‌తో చంపి.. పూడ్చిపెట్టి..
# భర్తను కడతేర్చిన భార్య..

**సహకరించిన సోదరి, ఆమె భర్త కేపీహెచ్‌బీ కాలనీలో ఘటన..**



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): కేపీహెచ్‌బీ కాలనీలో దారుణం చోటుచేసుకున్నది. అగ్నిసాక్షిగా వివాహం చేసుకున్న భర్తకు కరెంట్ షాక్ ఇచ్చి హత్య చేసింది ఓ మహిళ. ఆపై నిర్మానుష్య ప్రదేశంలో పూడ్చి పెట్టి.. ఎవరికి అనుమా నం రాకుండా ఊరికి వెళ్లింది. ఇందుకు ఆమె సోదరి, ఆమె భర్త సహకరించారు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం, పాత లింగయ్య పల్లి గ్రామానికి చెందిన బోయిని సాయిలు (45), కవిత (42) లకు 20 సంవత్సరాల క్రితం పెళ్లి జరిగింది. వీరికి కూతురు, కుమారుడు ఉ న్నారు.

2లో

## హుమాయున్ నగర్‌లో గంజాయి విక్రయ ముఠా అరెస్ట్

మెహిదీపట్నం, ఏప్రిల్ 21: డబ్బులను సులభంగా సంపాదించాలనుకునే వేరే రాష్ట్రం నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తున్న నలుగురు సభ్యుల ముఠాను హుమాయూన్ నగర్ పోలీసులు సోమవారం పశ్చిమ మండలం ట్రాన్స్‌పోర్టు పోలీసులతో కలిసి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ భోళా నగర్‌కు చెందిన రౌడీ షీటర్ మహ్మద్ సోఫియోద్దీన్ అలియాస్ సోఫియాన్ (24).. మాసాబ్ ట్యాంక్ పోచమ్మ బస్తీకి చెందిన సయ్యద్ దావూద్ అలీ(26), హుమాయూన్ నగర్‌కు చెందిన సయ్యద్ రోమన్ (26), బహదూర్‌పురా కిషన్‌బాగ్‌కు చెందిన మహమ్మద్ అయూబ్(22)తో కలిసి మహారాష్ట్ర నాగ్‌పూర్ నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తున్నాడు. గంజాయి విక్రయిస్తున్నట్లు



సోమవారం నాడు విశ్వసనీయ సమాచారం అందుకున్న పశ్చిమ మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు, హుమాయూన్ పోలీసులు ఫస్ట్ లాన్సర్‌లో పట్టుకున్నారు. నిందితుల నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గంజాయికి బానిసలు కావద్దని యువతకు పోలీసులు సూచించారు.

## రజతోత్సవ సభకు తరలిరండి

**వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 : బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, ఉద్యమకారుడు సంపత్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి విడుదల చేశారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధనతో బంగారు మయంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు భారీగా తరలివెళ్లేలా అందరు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అనిల్, పులి మహేశ్, నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, రవికాంత్ పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో చంపి.. పూడ్చిపెట్టి..
# భర్తను కడతేర్చిన భార్య..

సహకరించిన సోదరి, ఆమె భర్త కేపీహెచ్‌బీ కాలనీలో ఘటన..అయితే.. పెళ్లయిన కొద్ది రోజులకే కవిత ప్రవర్తన అనుచితంగా ఉండడంతో.. భార్యాభర్తలు విడివిడిగా ఉంటున్నారు. సాయిలు పిల్లలతో కలిసి ఊరిలో.. కవిత హైదరాబాద్‌కు వచ్చి ఉంటుంది. ఆమె ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటుందని సమాచారం. అప్పుడప్పుడు ఊరికి వెళ్లి భర్త, పిల్లలను కలిసి తిరిగి నగరానికి వ స్తుండేది. ఈ క్రమంలో ఈనెల 12న ఊరికి వెళ్లిన కవిత.. భర్త సాయిలును కలిసి.. హైదరాబాద్‌లో ఉద్యోగం చూపిస్తాను అంటూ తీసుకొచ్చింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని మిత్ర హిల్స్ ప్రాంతంలో నివసిస్తున్న తన సోదరి జ్యోతి, ఆమె భర్త మల్లేశ్‌లు నివాసం ఉంటున్న గుడిసెకు కవితా, సాయిలు వచ్చారు. ఈనెల 18న భార్య కవిత ప్రవర్తన పై సాయిలు గొడవ పడ్డాడు. దీంతో కవిత.. తన సోదరి జ్యోతి, ఆమె భర్త మల్లేశ్‌లు కలిసి సాయిలు ను హతమార్చాలని పథకం వేసుకున్నా రు. వెంటనే కరెంట్ షాక్ ఇచ్చి సాయిలును హత్య చేశారు. సాయిలు చనిపోయాడని నిర్ధారించుకున్న ఆ ముగ్గురు.. శవాన్ని మాయం చేయాలనుకున్నారు. శవాన్ని మూటలో కట్టి ఆటోలో వేసుకొని ఊరికి వెళ్లే మార్గమధ్యలో ఎక్కడైనా నిర్మానుష్య ప్రదేశంలో పూడ్చి పెట్టాలనుకున్నారు. అక్కడే ఓ ఆటోను మాట్లాడుకున్నారు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత ఆటో డ్రైవర్‌కు అనుమానం వచ్చి మూటలో ఏముందని వారిని ప్రశ్నించగా.. పొంతన లేని సమాధానం చెప్పారు. దీంతో వారు.. తమపని కాదని నిర్ణయించుకొని తిరిగి జ్యోతి, మల్లేశ్‌లు నివాసముండే ఇంటికి మూటతో చేరుకున్నారు. ఆ తర్వాత రాత్రి సమయంలో వారు నివాసం ఉం డే ప్రాంతానికి సమీపంలో నిర్మానుష్య ప్రదేశానికి మృతదేహాన్ని తీసుకెళ్లి నిర్మాణ వ్యర్థాల కింద పూడ్చిపెట్టారు. ఎవరికి అనుమానం రా కుండా ఉండాలని.. కవిత మరునాడు సొంత ఊరికి వెళ్ళింది. భర్త సాయిలు ఇసుక పనికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని అబద్ధం చెప్పింది. పొంతన లేని మాటలు చెబుతున్న కవితపై అనుమానం వచ్చిన సాయిలు తల్లి, పిల్లలు ఊరి పెద్దలకు విషయాన్ని చెప్పారు.


## బస్వాపూర్ నిర్వాసితులకు పరిహారం ఎన్నడో?

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బస్వాపూర్ (నృసింహసాగర్) రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. పరిహారం కోసం నిర్వాసితులు మూడున్నరేళ్లుగా నిరీక్షిస్తున్నారు. రిజర్వాయర్ కింద భూములు, ఇళ్లు కోల్పోతున్న తమకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని బాధితులు విన్నవిస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం 2019లో రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారులు బీఎన్.తిమ్మాపూర్‌లో ని ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన స్ట్రక్చర్ వాల్యువేషన్ (ఇళ్ల కొలతలు) చేపట్టారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ప్లాట్లను పంపిణీ చేయడంతో పాటు నిర్మాణానికి డబ్బు చెల్లించినా, లేఅవుట్‌లో మౌలిక వసతులు కల్పించలేదు. నిర్వాసితులకు పరిహారం చెల్లింపు సైతం నిలిచింది. రిజర్వాయర్ నిర్మాణ పనులు 85శా తం పూర్తయినా, నిర్వాసితుల కు పునరావాసం పూర్తికాకపోవడంతో రిజర్వాయర్‌లో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకుండా పోయింది. ప్రాజెక్టు పనులు సైతం రెండేళ్ల క్రితమే నిలిచిపోయాయి. ప్రభుత్వం తక్షణమే రూ. 162కోట్లు కేటాయించిన పక్షంలో నిర్వాసితులను పునరావాస కేంద్రాలకు తరలించి, నీటిని నిల్వ చేయవచ్చు. బస్వాపూర్ రిజర్వాయర్ కారణంగా భూములు, ఇళ్లు కోల్పోతున్న బాధితులకు పరిహారం చెల్లించేందు కు ప్రభు త్వం రూ. 50కోట్లు మంజూరు చేసింది.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన చట్టం భూ భారతి పై అవగాహన సదస్సు.

**కల్హేర్ మండల కేంద్రానికి వస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిలి**

**రైతులతో ముఖాముఖిగా సమస్యలపై అవగాహన**



**క్రైమ్ మిర్రర్):** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హే ర్ మండల కేంద్రంలో మంగళవారం రోజు జిల్లా కలెక్టరు వల్లూరి క్రాంతి అదేశాల ప్రకారం. భూభారతి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని కల్హే ర్ మండల తాసిల్దార్. కే.శివ శ్రీనివాస్ విలేకరులకు ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తూ తెలిపారు తహసీల్దార్ మాట్లాడుతూ భూ భారతి నూతన చట్టంపై అవగాహన .జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆధ్వర్యంలో సదస్సు కార్యక్రమము తేది: 22.04.2025 రోజున మధ్యాహ్నం 1.30 గం – ని లకు కల్హేర్ మండలము రైతు వేదిక నందు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి. పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కర్ , నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు . డాక్టర్ పి సంజీవరెడ్డి. ఎమ్మెల్సీ. మరియు .జిల్లా కలెక్టర్. వల్లూరి క్రాంతి.మరియు అడిషనల్ కలెక్టర్ మరియు తహశీల్దార్ ఆధ్వర్యం నిర్వహించబడుతుందని తెలిపారు . కావున రైతు సోదరులు రైతు సోదరీమణులు మరియు వక్తలు అందరూ ఇట్టి భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమము సభకు హాజరు అయి అవగాహన సదస్సులో పాల్గొని భూభారతిలో ఉన్న మంచి చెడు సమస్యలపై సూచనలు సలహాలు ఇవ్వగలరని తెలియని వాటికి ఉన్నత అధికారుల ద్వారా సలహాలు పొందగలరని. సమస్యల పరిష్కారానికి మీ యొక్క సహకారం అందించి ఇట్టి సభను

# 27న ఛలో వరంగల్ బహిరంగ సభ విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి**

**మాజీ వార్డ్ సభ్యులు రమేష్**



**మొయినాబాద్ (క్రైమ్ మిర్రర్):** నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మొయినాబాద్ మండలం నాగిరెడ్డి గూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు రమేష్ పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ హయాంలో పదేళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా విసుగు వెండుతున్నారని ఆరోపించారు. ప్రజాపాలన అంటూ ప్రజా ధనాన్ని దోచుకుతింటున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో బ్రహ్మాండంగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కనీసం ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పాయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం కోసం ఈ నెల 27న ఛలో వరంగల్ సభకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. రజతోత్సవ సభకు మాజీ సీఎం కేసిఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కావున బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన రమేష్ పిలుపునిచ్చారు.

## హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**రాష్ట్రంలో నిలిపివేసిన కారుణ్య నియామకాలు చేపట్టాలి**

**చేసిన తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పుప్పాల అశోక్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దేశంలో పనిచేస్తున్న హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చట్ట సవరణ చేయాలని రాష్ట్రంలో నిలిపివేసిన కారుణ్య నియామకాలను అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిఫార్సు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని సోమవారం కలసి వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, ప్రకాష్, కమిటీ సభ్యులు కిరణ్, పవన్ మరణించిన హోంగార్డ్ కుటుంబ సభ్యులు నాగరాజు, పాషా తదితరులు పాల్గొన్నారు.





## హఫీజ్పేట్ సర్వే నెంబర్ 79,39 ఎకరాలు ప్రభుత్వ భూమి నీ పరిశీలించిన సిపిఐ నారాయణ

**- ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వం దగ్గర ఉండాలి లేదా ప్రజలకు ఇవ్వాలి**

**శేరిలింగంపల్లి,(క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆఫీస్ పెట్ డివిజన్ పరిధిలో గల సర్వే నంబర్ 79,39 ఎకరాల భూమిని పరిశీలించిన సిపిఐ నాయకులు నారాయణ. ప్రభుత్వ భూమి అన్యాకాంతం అధికారులు నిర్లక్ష్య వైఖరి బట్టబయలు చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ వందల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి ప్రవేట్ వ్యక్తులకు ధారా దత్తం చేసిన అధికారులను.వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి అని ఆయన అన్నారు.ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వంతో ఉండాలి లేదంటే ప్రజలకు దక్కాలి అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కూల్చివేతలను సిపిఐ నారాయణసమర్థించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూమి చాలావరకు కబ్జాలకు గురి అయిందని ఎక్కడ ఖాళీ స్థలం కల్పిస్తే అక్కడ కబ్జాకో రులు గద్దల్ల వాలిపోతున్నారని సిపిఐ నారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సిపిఐ రామకృష్ణ, జిల్లా సమితిసభ్యులు చందు యాదవ్. ఏఐటిసియుసి మండల అధ్యక్షులు తుపాకుల రాములు,ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్,బి నారాయణ,రఘు. పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలి

**బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అణగంటి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో వున్న ఉద్యమకారులను పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రోడ్డు నిర్మాణ పనులు పునర్నిర్మాణం చేయాలి

**ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవ్ పూర్ మండలం సూరారం గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న రెండు పెట్రోల్ బంకుల సమీపంలో గల రోడ్డు ప్రమాదకరంగా ఉన్నందున గ్రామస్తులకు మరియు వాహనాదారులకు సంబంధిత అధికారులు దానిపై చర్యపెట్టి వెంటనే పునర్ మీద చర్యలు తీసుకోవాలని మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ అధ్వానంగా మారిన రోడ్డును త్వరలోనే మరమ్మతులు చేయాలని లేనిపక్షంలో ప్రజల తరఫున పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న ఈ గుంతల నిర్మాణం త్వరగా పూర్తి చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మన రవాణాస ఫీగా ఉంటుందని అన్నారు.





# అసమర్ధ పాలనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

- ఇచ్చినా హామీను అమలు చేయలేకపోతున్నారు
- పచ్చటి గ్రామాలను మున్సిపాలిటీలుగా మారుస్తున్నారు
- పటాన్చెరు నియోజకవర్గం కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి
- గుమ్మడిదల లో పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం
- ఈనెల 27 రజోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుప





**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** అసమర్ధ పాలనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న నేటి వరకు హామీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటని పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి విమర్శించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. అంతేకాక ప్రజలకు అసమర్ధ పాలనను అందిస్తున్నారని రోజుకో మాట పూటకో సర్వే పేరుతో ఆందోళనలకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక పచ్చటి వ్యవసాయ నిలయంగా ఉన్న జిన్నారం గుమ్మడిదల గ్రామాలను మున్సిపాలిటీగా మార్చడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకోకపోతే ప్రజల తరఫున పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. అనంతరం ఈనెల 27 వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజోత్సవ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సభను నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెల్లి విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెట్టు కుమార్ యాదవ్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కోలన్ బాల్రెడ్డి జిన్నారం వెంకటేశం గౌడ్ మంద భాస్కర్ రెడ్డి నియోజకవర్గం స్థాయి నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్వైజర్ శివరాణి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ ప్రోగ్రాంలో కార్యక్రమం

- గర్భిణులకు బాలింతలకు ముఖ్య సూచనలు సలహాలు
- చిరుధాన్యాల అవగాహనపై అధికారుల విశ్లేషణ





**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవ్ పూర్ లో నిర్వహించిన పోషణ పక్షోత్సవాలు కార్యక్రమంలో పిల్లల రక్షణ గురించి పలు అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీడీపీఓ మాట్లాడుతూ రక్తహీనత నివారణ గురించి వివరించడం జరిగినది గర్భిణీ మూడవ నెల నుండి తొమ్మిదో నెల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించడం జరిగినది .అలాగే వెయ్యి రోజుల (గోల్డెన్ డేస్) ప్రాముఖ్యతను గురించి చెప్పడం జరిగినది. అలాగే చిరుధాన్యాల పైన అవగాహన కల్పించడం జరిగినది. రోజువారి ఆహారంలోనే చిరుధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పడం జరిగినది. మండలంలోని బాల్య వివాహాలు కాకుండా అందరం కలిసికట్టుగా పని చేయాలి అని చెప్పడం జరిగినది .బాల్యవివాహాలు చేయడం వలన జరిగే అనర్థాలను గురించి వివరించడం జరిగినది . ఆస్పిరేషన్ నేషనల్ లెవెల్ లో ఐదవ ర్యాంకు రావడం జరిగింది .ఫస్ట్ ర్యాంకుగా రావాలని ఇంకా ఎక్కువగా కృషి చేయాలి అందరం కలిసి ( లైన్ డిపార్ట్మెంట్స్ ) ఫస్ట్ వచ్చేలా కష్టపడాలని చెప్పడం జరిగింది. మెడికల్ ఆఫీసర్ కళ్యాణి మాట్లాడుతూ గర్భిణీ తప్పకుండా ఐరన్ కాల్షియం టాబ్లెట్స్ ఎక్కువగా తీసుకోవాలి . తీసుకునే విధానం గురించి చెప్పడం జరిగినది. రక్తహీనత లేకుండా ప్రతి గర్భిణీ కూడా 13 గ్రాములు ఉండేలా చూసుకోవాలని చెప్పడం జరిగినది .ఎంపీడీవో గారు మాట్లాడుతూ పలిమల మండలంలోని బాల్యవివాహాలు తగ్గించే దిశగా అందరము కలిసికట్టుగా కృషి కృషి చేయాలి . అందరూ కూడా తమ వంతు బాధ్యతగా పని చేయాలని చెప్పడం జరిగినది .అలాగే టీచర్స్ కూడా అందరూ ఫ్రీ ప్రీస్కూల్లో కార్యక్రమాలు బాగా నిర్వహిస్తున్నారు. ఇంకా ఎక్కువగా నిర్వహించాలని చెప్పడం జరిగినది . 6 సంవత్సరాలలోపు పిల్లలు కచ్చితంగా అంగన్వాడీ సెంటర్లో ఉండాలి .ఆరు సంవత్సరాలు నిండిన తర్వాత గవర్నమెంట్ స్కూల్ కి తప్పకుండా పంపించాలని చెప్పడం జరిగినది. సమావేశం అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు అక్షరాభ్యాసము చేపించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఏపిఎమ్ సునీత ఐకెపి సీసీ స్వామి , పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బిసి స్వప్ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ పృథ్వీరాజు , స్కూల్ హెచ్ఎం ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ ఆశా కార్యకర్తలు తల్లిదండ్రులు హాజరు కావడం జరిగినది.

# సూదన బోయిన చంద్రయ్య జ్ఞాపకార్థం చలి వేంద్రం

**ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చలి వేంద్రం ప్రారంభం**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామం నాంపల్లి మండల సమైక్య వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సూదన బోయిన చంద్రయ్య జ్ఞాపకార్థం రైతుల దాహం తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేసిన కుమారుడు సూధన బోయిన మల్లయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు జి. ఇందిర, పరమేష్, నాగరాజు, నరసింహ, యాదయ్య, శ్రీను, గోపాల్, శ్రీశైలం, శంకర్, కృష్ణయ్య, వెంకటమ్మ, భవాని, తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 21:** భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో భూగర్భ జలాల పరిరక్షణ పై భూగర్భ జలాల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గృహాలు, పరిశ్రమలు మరియు వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పౌండ్ లు విస్తృతంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ వస్తుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మరియు పట్టణాలలో నీరు ఎక్కడ నిలబడుతుందో, ఇంకుడు గుంతలు ఎక్కడ నిర్మించాలి అనేది గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని ఇంకుడు గుంతల నిర్మాణాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో లోని ప్రతి గృహాంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఇంకుడు గుంతలు ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలు పరిధిలో ఇంకుడు గుంతలు త్రవ్వినవారికి ఉచితంగా సిమెంట్ రింగ్ లు మరియు కవర్ షీట్ ను అందిస్తామని ఆయన తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో చేపట్టిన వారికి అధికారులు సన్మానం చేయాలని సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన రీతిలో చేపట్టాలని నీరు ఇంకుడు గుంతలోకి వెళ్ళు విధంగా నిర్మాణాలు ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వసతి గృహాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ఈ వేసవిలో చెరువుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉంటాయని వాటిలో పూడిక తీయు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువుల్లోని పూడిక తీసిన మట్టిని రైతుల వ్యవసాయ పొలం కి ఉపయోగపడు చర్యలు చేపట్టాలని, ఆ వివరాలను రిజిస్టర్లు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని దమ్మపేట, జూలూరుపాడు, చంద్రుగొండ, సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లో 16 గ్రామాలలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నాయని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున ఇంకుడు గుంతలు ఫామ్ పాండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వారంలో ఒకరోజు ఇంకుడు గుంతల తవ్వకానికి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు ద్వారా నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్ ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగిన ప్రదేశాలు గుర్తించాలన్నారు. నీటి వృధా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఒకటే మార్గమని ఇంకుడు గుంతలు త్రవ్వటం విస్తృతంగా చెట్లు నాటడం ద్వారానే భూగర్భ జలాలను పెంపొందించవచ్చును కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు మరియు ప్రజలు అందరూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలను జల్ సంచయ్ జన్ భాగి దారి లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో భూగర్భ జల శాఖ ఏడి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ శాఖ ఈఈ రంజిత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, అడిషనల్ డిఆర్డిఏ రవి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గ్ మండల కేంద్రంలో 1.20 కోట్ల తో గ్రంథాలయ భవనంకు శంకుస్థాపన,,

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:-** గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జనకు నిలయాలు, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం రోజు కొందుర్గ్ మండల కేంద్రంలో 1.20 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించే శాఖా గ్రంథాలయం భవన కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం గ్రంథాలయానికి వెళ్లడం ద్వారా ప్రతి రోజు దేశం లో జరిగే ప్రతి చిన్నా విషయాన్నికూడా తెలుసుకునే అవకాశం ఉంది అని నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధమమేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అన్ని పెద్ద గ్రామాల్లో గ్రంథాలయాలు మంజూరు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ క్రైమ్ మిర్రర్:** వేసవికాలం నీటి ఎద్దడిని నివారించేందుకు రాబోవు వర్షాకాలం ముందస్తు



జాగ్రత్తల నిమిత్తము జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డిఈ లకు ప్రత్యేక సూచనలు, ఆదేశాలు ఇవ్వటం జరిగినది. వేసవి కాలంను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీలు బ్లాక్ కాకుండా, అదేవిధంగా రోడ్లపై ఉన్న ప్యాచ్ వర్క్ చేసి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడాలని, కార్పొరేషన్ లోని మూడు చెరువుల చుట్టూ వీధిలైట్లు ఏర్పాటుతోపాటు మూడు చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తీసివేసి చెరువుల సుంద్రీకరణలో భాగంగా పరిశుభ్రంగా ఉండేటట్లు, చందన చెరువు వద్ద నూతన టాయిలెట్లు ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ పరిధిలో ఉన్న టాయిలెట్స్ అన్నిటిని మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేట్టు చూడాలని, బాలాపూర్ సెంటర్ వద్ద ఉన్న లేబర్ అడ్డాను, స్ట్రీట్ వెండర్స్ షెడ్ వద్దకు తరలించాలని ఆదేశించడం జరిగినది.

## తిరిగి బీఆర్ఎస్ గూటికి మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్



**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** గుమ్మడిదల మండల మాజీ జడ్పిటిసి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ తన సొంత గూటికి తిరిగి చేరడానికి పటిష్ట నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు ఆయన బీఆర్ఎస్ పార్టీతో చర్చలు జరిపినట్లు సమాచారం. ఈనెల 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజోత్సవ సభ ముందు కుమార్ గౌడ్ అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది.గతంలో, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన కుమార్ గౌడ్, ఇప్పుడు తిరిగి బీఆర్ఎస్ గూటికి రావడం, మండల వ్యాప్తంగ చర్చనీయాంశంగా మారింది.

## కుట్టు మిషన్ల పంపిణీ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం నేరడ ప్రాథమిక పాఠశాలలో నల్లగొండ లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో 15 ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ మదన్మోహన్ రేపాల పాలుగొని ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్న విద్యార్థుల తల్లులకు కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరము మాట్లాడుతూ ఈ కార్యక్రమం చాలా విశిష్టమైనదని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లులు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగించి కుట్టిన దుస్తులను ప్రదర్శించడం చాలా గొప్పగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగితే చాలామందికి ఉపయోగపడుతుందని భవిష్యత్తులో ఇట్టి కార్యక్రమానికి తన వంతు సహాయంగా మరొక కుట్టు మిషన్ కూడా ఇప్పిస్తానని తెలిపారు. లయన్ అశోక్ రెడ్డి గట్టుపల్లి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి తోటి వారికి ఎంతో కొంత సేవా చేయాలని నలుగురికి ఉపయోగపడేలా ఉండాలని కోరారు ఈలాంటి కార్యక్రమాలు ఎంతో సేవాస్ఫూర్తినిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు,లయన్ సరళ,లయన్ కోడె సతీష్ కుమార్,చిలుకూరి రామకృష్ణ,అశోక్ రెడ్డి,మామిడి పద్మ,శారద,చంద్రావతి,రేపాల విజయలక్ష్మి,ఇందిరా తదితరులు పాల్గొన్నారు



# ప్రతి మనిషికి ఆధార్ లాగే భూధార్ కార్డ్

- భూ భారతి ద్వారా సాగు చేసే ప్రతి రైతుకు న్యాయం జరుగుతుంది.
- రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులు.
- వచ్చే నెల నుంచి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి.
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి.

**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో :** భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులు, భూములున్న ప్రతి ఒక్కరి కోసం తీసుకొచ్చిందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి-2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా, చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెలాఖరు నాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసీల్దార్ స్థాయి అధికారులు వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో మార్పులు తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణి లో ఎలాంటి అవకాశం లేదని, భూ భారతి లో దీనిని పరిష్కరించనున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని, వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డీ-లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు





పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు.సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి 100 సంవత్సరాలు పనికొచ్చేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, చందంపేట మండలంలోని పలు గ్రామాలలో అటవీ భూములకు పట్టాలిచ్చారని, అయితే గడచిన పదేళ్లలో రైతులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారని, వీటన్నిటికీ ఎంజాయ్ మెంట్ సర్వే చేసి నిజమైన హక్కుదారులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే డి ఫారెస్ట్ అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, తిరుమలగిరి సాగర్ లాగే చందం పేట మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకొని ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్నందున అదనపు కోటా కింద ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయడంతో పాటు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నియోజకవర్గంలోని భూములకు సాగునీటి తీసుకొస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్లతో ఏదుల నుండి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని, దీని ద్వారా లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని ,దీంతో పాటు, చిన్న చిన్న లిఫ్టులన్నిటిని పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి తీసుకువచ్చిందని, దీంతోపాటు, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ అమలు చేస్తున్నదని ,వీటన్నిటిని వినియోగించుకోవాలని కోరారు.శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ధరణిలో అనేక సమస్యలు ఉండేవని సాగు కాలాన్ని తీసివేశారని, అలాగే కొన్ని గ్రామాలు ధరణిలో బ్లాక్ చేయడం జరిగిందని, వీటన్నిటిని పరిష్కరించేందుకు భూ భారతి



తీసుకు వచ్చిందని, డీ ఫారెస్ట్ భూములు పరిష్కరించే దిశగా ఆలోచించాలని, నల్గొండ జిల్లాలో సర్వేయర్లు తక్కువగా ఉన్నందున మండలానికి ఒక సర్వేయర్ ను నియమించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అందరికీ మేలు జరిగేలా భూ భారతిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 2020లో వచ్చిన ధరణి వల్ల చందంపేట మండలంలోని 6 గ్రామాలు బ్లాక్ లో ఉన్నాయని, భూ భారతి ద్వారా వాటిని పరిష్కరించే అవకాశం ఇప్పుడు ఉందన్నారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30వ రోజు పని పూర్తవుతుందని, ఒకవేళ కానట్లయితే 31వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందన్నారు. ఈ అధికారాలు ఆర్డీవోకు ఉన్నాయని, ఉచిత న్యాయ సహాయం ఏర్పాటు చేసే అవకాశం, సంవత్సరానికి ఒకసారి భూమి రికార్డులను అప్డేట్ చేసె అవకాశం భూ భారతి లో ఉన్నాయని కలెక్టర్ వేల్లడించారు. చందం పేట మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, దేవరకొండ అదనపు ఎస్పీ మౌనిక, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూరారం పాఠశాలలో సైకిళ్లు పంపిణీ

- మహదేవపూర్ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

**క్రైమ్ మిర్రర్ , మహదేవపూర్ మండల ప్రతినిధి:** మహదేవపూర్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ సూరారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు నేడు సైకిల్ పంపిణి చేయడం జరిగింది. సూరారం పాఠశాలకు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ ను చక్కగా సద్వినియోగం చేసుకొని Z ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సూచనలతో సైకిల్ లను కొనుగోలు చేయడం జరిగింది.ఈ సందర్భాన్ని ఉద్దేశిస్తూ ప్రధానోపాధ్యాయులు గారు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు ఈ సైకిల్ లు ఎంతగానో తోడ్పాటు అందిస్తాయని సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసినటువంటి ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్ వలన విద్యార్థులకు మేలు జరిగిందని ప్రధానోపాధ్యాయులు గారు ఒక ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మెతుకు పురుషోత్తం రెడ్డి ఉపాధ్యాయులు జరుపుల రవీందర్ సర్, M. వెంకటేశ్వర్లు సర్, పల్నాటి సతీష్ సర్, గంగిశెట్టి టేశ్వర్లు సర్, CH. కవితా మేడమ్, P.కార్తీక్ సర్, D. మనోహర దేవి మేడమ్, V. మేరీ భాయి మేడమ్ ,V.సునీల్ సర్, M .చంద్రమౌళి సర్, G. నగేష్ సర్, T. గోపికృష్ణ సర్, P.కవిత మేడమ్, M.రామన్న గారు,శ్రీనివాస్ గార్లు తదితరులు అభినందించారు & విద్యార్థులను పొగడ్తలతో ముంచెత్తారు.



# గుండెపోటుతో మరణించిన నరేష్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చిన్ననాటి స్నేహితులు

- కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పూర్వ విద్యార్థులు, (మహిళ) స్నేహితురాలు
- స్నేహితులంటే ఇలా ఉండాలని ప్రతి ఒక్కరికి చాటి చెబుతున్న జిన్నారం పదవ తరగతి విద్యార్థులు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** మండల కేంద్రమైన జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామానికి చెందిన గుర్రాల నరేష్ యాదవ్ ఈనెల 11న అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించాడు. 2003- 2004 జడ్పిహెచ్ఎస్ జిన్నారంలో పదవ తరగతి చదివిన తోటి విద్యార్థి మిత్రులు గుర్రాల నరేష్ యాదవ్ నివాసానికి విచ్చేసి ఆయనకు ఆత్మ శాంతించాలని సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మిత్రులు మాట్లాడుతూ నరేష్ అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అదేవిధంగా వాళ్ళ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటూ అదేవిధంగా పదవ తరగతి చదివిన 20 సంవత్సరాలు అవుతున్న తోటి మిత్రులు, మహిళ స్నేహితురాలు, తోచిన సహాయం చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం ఇచ్చి ఆ కుటుంబ సభ్యులకు అండదండగా



ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నరేష్ భార్య సుమలత, కూతుళ్లు ఐశ్వర్య, నందిని, కుమారుడు భాను ప్రసాద్, కుటుంబ సభ్యులు తోటి జడ్పిహెచ్ఎస్ జిన్నారం ఎస్ఎస్ సి 2003-2004 బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరానికి మంచినీటి సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ పార్టీ

- కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** 10 సంవత్సరాలు అధికార పార్టీ శాసన సభ్యుడిగా పని చేసిన మాధవరం కృష్ణారావు నిన్నటిదాకా నాలాలు, పూడికతీత అంటూ నియోజవర్గంలో చేసిన రాజకీయాలు చెల్లుబాటు కాకపోవటంతో ఇప్పుడు కొత్తగా ఓటికుండ రాజకీయాలు మొదలుపెట్టాడని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ హయంలో హైదరాబాద్ నగరానికి నీళ్ళ కరువు వచ్చిందని మళ్లీ ఖాళీ బిందెలతో క్యూలో నిల్చోవలసి వస్తుందని మొసలి కన్నీరు కార్చడం మొదలు పెట్టాడని విమర్శించారు. అసలు హైదరాబాద్ కు తాగునీటి సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని మంజీరా నీరు, కృష్ణ నది నీటిని ఫేస్ 1, ఫేస్ టు, ఫేస్ త్రి ద్వారా, ప్రస్తుతం మనం తాగుతున్న గోదావరి నీళ్లు కాంగ్రెస్ హయాంలోనే పైప్ లైన్ ద్వారా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి హైదరాబాద్ కు తరలించి నగర ప్రజల దాహార్తిని తీర్చింది అన్నారు. నగర ప్రజలను తగు నీటి కోసం ఇబ్బందులు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు చూడలేదని రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు తాగునీటిని అందించలేదంటూ ఎమ్మెల్యే కృష్ణారావు ఆరోపించడానికి కాంగ్రెస్ నాయకులు ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి ఖండిస్తూ సోమవారం బాలనగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు శవ రాజకీయాలు చేసిన తరహాలో నీటి విషయంలో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మోటార్లు సీజ్ చేస్తున్నారని అధికారులను తప్పు తప్పు పట్టడంపై వారు స్పందించారు. ఎవరికి వారే మోటార్లు పెట్టి నీరు లాగేసుకుంటే చివరి కాలనీలకు ప్రజలకు అపార్ట్మెంట్లో పైనున్న వారికి నీళ్లు ఎలా వస్తాయని అనుకుంటున్నారని వారు ప్రశ్నించారు. కొద్ది మ%శీ%దే నీరు మొత్తం లాగేసుకుంటే మిగిలిన వారి పరిస్థితి ఏంటని వారు ధ్వజమెత్తారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుకుంటుందని ఎవరిని ఇబ్బంది



పెట్టాలని చూడదన్నారు.గత టిఆర్ఎస్ హయాంలో 10 ఏళ్లలో నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటిని కృష్ణారావు, అతని అనుచరులు కబ్జాలు చేసి నీటి వనరులను ధ్వంసం చేశారని వారు విమర్శించారు. కృష్ణారావు అతని అనుచరులు కబ్జా చేసిన చెరువుల్లో సున్నం చెరువు, బోయిన చెరువు, మైసమ్మ చెరువు, నల్లచెరువులు ఉన్నాయన్నారు. చెరువులో నాళాలు చెరువు శిఖరం ప్రాంతాలు కబ్జా చేసి అమ్ముకుని సొమ్ము చేసుకున్న సంస్కృతి టీఆర్ఎస్ దే అని వారు విమర్శించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో నీటి వనరులను లేకుండా చేసిన చరిత్ర కృష్ణారావుది ఇలా చెరువులు మాయం కావడంతోనే నువ్వు గర్భ జలాలు అడుగంటి ప్రస్తుత%శీ% నీటి కొరత ఏర్పడిందన్నారు. మరోవైపు అక్రమ కట్టడాల విషయంలోనూ కృష్ణారావు అడ్డుపడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అధికారులు చట్టాన్ని అమలు చేస్తారని అయితే అనుమతులు గురించి అక్రమ కట్టడాలు అతను ఎలా సమర్థిస్తాడని ప్రశ్నించారు. అసలు టిఆర్ఎస్ హయాంలోనే లెక్కకు మిక్కిలి అక్రమ కట్టడాలు పుట్టుకొచ్చాయని వాటికి తాగునీరు డ్రైనేజీ విద్యుత్ సరఫరా చేయడమే ఇప్పుడు తలకు మించిన భారంగా తమకు తయారైందన్నారు. అన్నారు చట్టాన్ని దాటి చేసే ఏ పని అయినా తాము సహించబోమని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఇప్పటికైనా కృష్ణారావు ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని వారు సూచించారు.

## ఆంధ్ర రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు అబిద్ మీర్జాని సన్మానించిన జనసేన నాయకుడు ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నివాసం వద్ద నూతనంగా నియమితులైన ఆంధ్ర రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు జనసేన పార్టీ నాయకుడు అబిద్ మీర్జా, జనసేన పార్టీ పొలిట్ బ్యూరో మెంబర్ ఆరాం ఖాన్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పూలబుకే అందించి చాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యనిర్వాహక జనరల్ సెక్రటరీ మండలి దయాకర్, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, ఎన్ .నాగేంద్ర, వేముల మహేష్, కలిగినిడి ప్రసాద్, పోలే బోయిన శ్రీనివాస్, పసుపులేటి ప్రసాద్, అడబాల షణ్ముఖ, గడ్డం వీర, మండల రమేష్, చాంద్ భాష, మారుతి, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన కోలన్ రాజశేఖర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 132 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని భూమిరెడ్డి కాలనీ వాసులు సుంకరి వెంకటేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 45,000/- , ల ముఖ్యమంత్రి సహాయనిధి ని మంజూరు చేయించారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యునికి అందజేశారు.

## సామాజిక సేవలలో సైబరాబాద్ పోలీసుల పాత్ర అభినందనీయం


**చలివేంద్రాన్ని ప్రారంభించిన బాలానగర్ డీసీపీ**

**బాలానగర్, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ పోలీస్ సమాజ సేవలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. వారు నేరాలను అరికట్టడమే కాకుండా ప్రజల అవసరాలను తీర్చడానికి కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుందనటంలో అతిశయోక్తిలేదు. బాలానగర్ డివిజన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీఎస్, సోమవారం బాలానగర్ ఏసీపీ హనుమంతా రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దప్పిక తీర్చేందుకు బాలానగర్ పోలీస్ సిబ్బంది చేస్తున్న సామాజిక కృషి అభినందనీయమని అన్నారు. వివిధ పనులపై బాలానగర్ కేంద్రానికి వచ్చేవారికి వేసవిలో దప్పిక తీర్చడం సమాజసేవ చేయడమేనని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని పేర్కొన్నారు. బాలానగర్ పోలీస్ సేవలను, అవగాహన కార్యక్రమాలను గుర్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు, బాలానగర్ ట్రాఫిక్ సీఐ ఎన్. సురేష్, డిఐ నాగి రెడ్డి, ఎస్ఐ హాజీ మియా ఇతర సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.



# కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** ఎల్లవేళలా కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇండస్ట్రీ ఏరియాలో “అరుణ్ ప్రాజెక్ట్ మార్క్ ఇంజనీరింగ్ కుత్బుల్లాపూర్ నియర్ బై ప్రగతి నగర్” లో సివిల్ ఇంజనీరింగ్ ఎస్.వి. రామ్మోహన్ రావు గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేయడం జరుగుతుంది. సివిల్ ఇంజనీరింగ్ ఎస్ వి. రామ్మోహన్ రావు, అరుణ్ ప్రాజెక్ట్ మార్క్ ఇంజనీరింగ్ ప్రాజెక్టులో పని చేయడం జరిగింది. కొన్ని అనివార్య కారణాలవల్ల, ఎస్ వి రామ్మోహన్ రావు కు రావలసిన వేత్తనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ 2024 గత సంవత్సరం నుంచి ఏదో ఒకటి చెప్పితు నిర్లక్ష్యం చేస్తూ అరుణ్ ప్రాజెక్ట్ మార్క్ ఇంజనీరింగ్, మేనేజర్ లు పంపించేవారు. అతనికి 2024 గత సంవత్సరం జనవరి నెల 80,000/- రూపాయలు రావాల్సి ఉండగా ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన సివిల్ ఇంజనీరింగ్ ఎస్ వి. రామ్మోహన్ రావు తమకు తెలిసిన తోటి మిత్రుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన “అరుణ్ ప్రాజెక్ట్ మార్క్ ఇంజనీరింగ్ మేనేజర్ తో పలుమార్లు చర్చించి కార్మికుడికి గత సంవత్సరం జనవరి నెల మొత్తం రావాల్సిన వేతనం, 80,000/- వేల రూపాయలు ఇప్పించారు. సైట్ ఇంజనీర్ ఎస్.వి. రామ్మోహన్ రావు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ లో కొనసాగుతున్న అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ అధికారులకు వినతి





**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో గత కొంతకాలంగా అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ సోమవారం కూకట్ పల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో అదేవిధంగా కూకట్ పల్లి సర్కిల్ కార్యాలయంలోని ప్రజావాణిలో బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి అధికారులకు వినతి అందిస్తూ విజ్ఞప్తి చేశారు. పాపిరెడ్డి నగర్ బస్తీలో అక్రమంగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి నిత్యం లక్షల లీటర్లను తోడేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. బస్తీలో నీటి ఎద్దడి తలెత్తడంతో పాపిరెడ్డి నగర్ బస్తీ వాసులందరూ ఏకతాటిపైకి వచ్చి వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ గతంలో నిరసనలు సైతం చేపట్టారు. ప్లాంట్ల నిర్వాహకులకు కనీసం కనువిప్పు సైతం కాకపోవడంతో సోమవారం వివిధ విభాగాల అధికారులకు పెద్ద ఎత్తున బస్తివాసులందరూ తరలి వెళ్లి చంద్రారెడ్డి సమక్షంలో వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ వినతి పత్రాలు అందించి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ బస్తీ వాసులు, సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ, సంఘం ఇతర నేతలు, బస్తి మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు.

# గంగ్యాడలో ఘనంగా బీరప్ప జాతర...!

**డప్పు చప్పుల మధ్య పోతురాజుల విన్యాసాల..!**

**బోనాలు సమర్పించిన మొక్కలు చెలించుకున్న మహిళలు..!**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** బీరప్ప బోనాల జాతరను మహోత్సవం నవాబ్ పేట్ మండలం గంగ్యాడ గ్రామంలో సోమవారం కనుల పండువగా నిర్వహించారు.దారి పొడవునా పోతురాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాలు నడుమ గ్రామంల్లోని మహిళలు బోనాలు ఎత్తుకొని బీరప్పస్వామికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెలించుకున్నారు.సంస్కృతి,కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,ఆధ్యాత్మికత చింతనతో ప్రశాంత జీవ నం చేకూరుతుందని గ్రామస్తులు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేశం, గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి

**రూ. 15 లక్షల రూపాయలతో స్మశాన వాటిక మరమత్తు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సతీష్ గౌడ్**



**బాలానగర్, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల అన్ని స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని జవహర్ లాల్ నగర్లో అనుకోనున్న ముదిరాజ్ కులస్తుల స్మశాన వాటికలో సోమవారం15 లక్షల రూపాయలతో స్మశాన వాటిక మరమ్మత్తు పనులు స్థానిక ముదిరాజ్ సంఘం ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గత రెండు నెలల కింద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో స్మశానవాటికలను సందర్శించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా స్మశాన వాటిక చెందిన కులస్తులు గాని సభ్యులతో కలిసి సమస్యను స్వీకరించి నిధులను మంజూరు చేయించి ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో కుక్కల రాము, కష్యా, రాజు ముదిరాజ్, కుక్కల శ్రీను, కుక్కల కీర్తి ముదిరాజ్ చిన్న పాల్గొన్నారు.

# స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి

**రూ. 15 లక్షల రూపాయలతో స్మశాన వాటిక మరమత్తు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సతీష్ గౌడ్**

**బాలానగర్, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల అన్ని స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని జవహర్ లాల్ నగర్లో అనుకోనున్న ముదిరాజ్ కులస్తుల స్మశాన వాటికలో సోమవారం15 లక్షల రూపాయలతో స్మశాన వాటిక మరమ్మత్తు పనులు స్థానిక ముదిరాజ్ సంఘం ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గత రెండు నెలల కింద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో స్మశానవాటికలను సందర్శించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా స్మశాన వాటిక చెందిన కులస్తులు గాని సభ్యులతో కలిసి సమస్యను స్వీకరించి నిధులను మంజూరు చేయించి ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో కుక్కల రాము, కష్యా, రాజు ముదిరాజ్, కుక్కల శ్రీను, కుక్కల కీర్తి ముదిరాజ్ చిన్న పాల్గొన్నారు.



## సాహిత్యాన్ని ప్రజల మధ్యకు చేర్చిన కవియాత్ర

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** వికాస వేదిక సాహిత్య సంస్థ మై స్కూల్ కవియాత్ర సంయుక్త ఆధ్వర్యంలో ప్రతీష్టాత్మకంగా ఈ నెల 20 న ఆదివారం ఖమ్మం ఖిల్లా నుండి నేలకొండపల్లి బౌద్ధరామం వరుకు సాగే యాత్రను ప్రముఖ కవి డాక్టర్ గిరిసింహరావు పచ్చజేండా ఊపి లాంచానంగా ప్రారంభిస్తూ మండు టెండలో ఈ యాత్రచేయడం కవుల సంకల్పంకు నిదర్శనం అన్నారు. ఏ సంకల్పం తో ఈ పని తలపెట్టినారో అది సఫలీకృతము కావాలని పేర్కొన్నారు.కవి యాత్ర జాతీయ అధ్యక్ష కార్యదర్శులు కారం శంకర్ బి వెంకట్ లు తమ సంస్థ ఈ సమాజం లో శాంతి ప్రేమ జ్ఞానం పంచుతూ ప్రజలు సుఖ సంతోషలతో పరిఢదల్లానని కవులు భాద్యత గా తీసుకొని సాహిత్యం ప్రజల మధ్య ఉండాలని కోరుకొంటూ ఇప్పటి వరకు అనేక చోట్ల నిర్వహించడం జరిగిందని తెలిపారు.వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు సాధనాల వేంకట స్వామి నాయుడు లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సాహిత్యంలో నూతన వరవడి సృష్టిస్తూ అనేక సాహిత్య కార్యక్రమాలు వర్ధమాన యువ కవులను చేరదీసి వారికి వేదిక కల్పిస్తూ సుదూర ప్రాంతాల పరిచయాలు స్నేహ పూర్వక నడవడిక సాహిత్యం పై అవగాహన కల్పించి చైతన్యం ప్రజాపథం ప్రజాహితం కోరుకుంటూ నిర్విరామ కృషి చేస్తూ సమాజం లోని రుగ్మతలు రూపుమాపి మనిషి మనిషి మహొన్నతంగా ఉండాలని గాడితప్పుతున్న యువతరానికి దిశ నిర్దేశం చేసే కవిత్వాన్ని సృజన చేస్తూ ఉందని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చడతామనిఅన్నారు.ఈ యాత్ర ఖమ్మం మయూరి సెంటర్ నయ బజారు వరంగల్ క్రాస్ రోడ్స్ ముదిగొండ గోకినేపల్లి గువ్వలగూడెం లో భోజన విరామం అనంతరం నేలకొండపల్లి లో ఏడిషనల్ డిజిపి నటులు కవి రాందాస్ తేజ ముఖ్యతిది గా పాలుపంచుకొంటూ సందేశత్మాక కవియాత్రకు కొనియాడినారు.భక్త రామాదాసు విగ్రహానికి పూలమాలతో నివాళి అరిపించడం యాత్ర లో ప్రతి సెంటర్ లో అతిధులచే సందేశం కవులచే కవితాగానం జరిగింది.ఈ కార్యక్రమంలో సుదూర ప్రాంత ప్రముఖ కవులు చలపాక ప్రకాష్ ఎస్ యం సుభాని జన శ్రీ జనార్ధన్ ఇంకా బుక్కా సత్యనారాయణ ఆంగోతు జయవాసు రాజేష్ రాజేందర్ నల్ల కృష్ణ వీరభద్రం జహీరుద్దీన్ గుమ్మడి పుల్లయ్య శైలజా శ్రీనివాస్ సంధ్య చిలకబత్తిన వీరబాబు కృష్ణారావు మద్దం రమణ మూర్తి పంజాల ఐలయ్య కట్టెకోల చిన్న నర్సయ్య గాజుల భారతి కొత్త శంకర్ రెడ్డి తులసి దాస్ లు కవిత్వం చదవగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత చలపాక ప్రకాష్ సామాజిక సేవకుడు లతీఫ్ గాయకులు శేఖర్ బాబు పున్నయ్య పురుషోత్తం ఇటీవల పురస్కారాలు అందుకున్న బుక్కా సత్యనారాయణ లను అభినందన సత్కారము అందించనైనది.యాత్ర ముగింపు సభలో వేంకట స్వామి నాయుడు రచన నీవే ప్రశ్న అయిన చోట డా దూత రామ కోటేశ్వరరావు రచన పాలేరు నుండి పర్ణశాల వరకు హైదరాబాద్ కు చెందిన జన్ను లక్ష్మి రచన నువ్వా నేను ఓ ప్రపంచం కొంపెల్లి రామయ్య -నా గమనం హైదరాబాద్ కు చెందిన విజయరామ రాజు చైతన్య పతాకం పాటల సిడిలను ఆవిష్కరించడం పాలుగోన్న కవులందరిని ఘనంగా సత్కరించారు.



# రైతు - భూమి,బంధం తల్లి -బిడ్డ బంధం లాంటిది

- ధరణితో బాధపడ్డ రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా భూభారతి చట్టం....
- ఇక భూమిపై భయాలు లేని భద్రత, హక్కుల భరోసా రైతన్నకు....
- పేదల కన్నీటిని తుడిచేందుకు భూ భారతిని తీసుకువచ్చాం....
- భూసమస్యల పరిష్కారానికి 'భూ భారతి'...
- బీఆర్ఎస్ పాలనలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు..



**చందంపేట టౌన్ ఏప్రిల్ 21 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని మంత్రి అన్నారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూభారతి' పరిష్కారం చూపుతుందని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన తెలంగాణ భూభారతి చట్టం2025'పై రైతుల అవగాహన సదస్సులోలి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడుతూ... పది సంవత్సరాల భూ దాహంతో, ధన దాహంతో ఈ రాష్ట్రాన్ని పురిటిలోనే దోచుకునే %దీ=రా% అరాచక పాలన అనంతరం రాష్ట్ర ప్రజల దీవెనలతో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది అన్నారు. సాగు యోగ్యమైన భూములను రైతులకు డి ఫారెస్ట్ పట్టాల రూపంలో అందించారు అని అన్నారు. అదే విధంగా అనేక గ్రామాలలో పేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను కూడా ఆన్లైన్ నమోదు చేయకపోవడంతో ఆ రైతులు తమ హక్కులను కోల్పోయారు అని గుర్తు చేశారు. ఆ తర్వాత వాటికి తిరిగి ఆన్ లైన్ లో చేర్చడానికి ప్రయత్నించగా,ధరణి తప్పులను సరిచేసి నిజమైన రైతులకు న్యాయం చేసే అవకాశం ధరణిలో లేని కారణంగా గత కొన్ని సంవత్సరాల నుండి ఈ ప్రాంత రైతులు తిరగని కార్యాలయం లేదు..మొక్కని నాయకుడు గాని అధికారి గాని లేదు...కానీ వాళ్ళ భూ సమస్యకు పరిష్కారం దొరకలేదు అని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భూభారతి చట్టం 100 ఏళ్ల వరకు భూ సమస్యలు లేకుండా చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా, వారి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా నరకం అనుభవించారని, కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని,అధికారులు కూడా నిస్సహాలుగా ఉండి పోయారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. పేద రైతుల కన్నీళ్లను తుడిచే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని రూపొందించామని, గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు న్యాయం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో రూ.8 లక్షల కోట్లు అప్పులు చేశారని, వారు చేసిన భాకీలకు అసలు, వడ్డీలు కడుతూనే.. ఏన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. రైతులు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసా ఇస్తున్నామని, సన్నాలకు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రూ.500 సిలిండర్ రాయితీ, 200యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపు ద్వారా పేదలకు సన్న బియ్యం, పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ, ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు చెల్లింపు ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను కల్పించాలనే ఉద్దేశంతో బీసీ కుల గుణన చేపట్టి, 42% రిజర్వేషన్లను కల్పిస్తూ చట్ట సభల్లో అమోదించుకున్నామని, అలాగే ఎస్సీ వర్గీకరణ చేసి తెలంగాణ భారతదేశంలో రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలను నెరవేర్చడం జరిగింది అని చెప్పారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ద్వారా పేదబిడ్డలకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పం తీసుకోవడం జరిగింది అని అన్నారు. రైతుకు, రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసాగా ఎకరాకు, ఏడాదికి రూ.12 వేల ఆర్థిక భరోసా ఇవ్వడం జరిగింది అని అన్నారు.పేదవాడి ఆకలి తీర్చడమే కాదు%ఔా%ఆరోగ్యం, ఆత్మగౌరవం కాపాడాలని సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టడం జరిగింది అని అన్నారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్ల" పథకాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్ ,నెల్లికంటి సత్యం , రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో రమణా రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ కొంద్ర శ్రీశైలం యాదవ్,డాక్టర్ వేణుధర్ రెడ్డి, జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు,మండల అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వర్కింగ్ ప్రెసిడెంట్,ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.